A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 136 శనివారం డిసెంబర్ 09- 2023 పేజీలు 4. వేల :4 /

# ఏపీలో ప్రజలకు మరో మూడు నెలలే కష్టాలు.

ఆంధ్ర ప్రగతి గుంటూరు డిసెంబర్ 08 : టిడిపి అధినేత చంద్రబాబు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. శుక్రవారం ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరిన చంద్రబాబు %ా% పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు.మిచౌంగ్ తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించేందుకు ఆయన శుక్రవారం తొలుత గుంటూరు జిల్లా తెనాలి రూరల్ మండలం నందివెలుగు, పెదరావూరు పర్యటించి అనంతరం బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం, అమర్తలూరు మండలం, కూచిపూడి పెదపూడి గ్రామాలలో దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. తుపాను కారణంగా తాము తీవ్రంగా నష్టపోయామని, ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి పెట్టగా రూ.పది వేలు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అమర్తలూరు సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ..

తమ ప్రభుత్వంలో రైతులను, ప్రజలను అన్ని విధాలుగా ఆదుకున్నామని, హుద్‌హుద్ తుపాను సమయంలో రెండో రోజు ప్రధానమంత్రి రాష్ట్రంలో పర్యటించి.. నష్టపరిహారం ప్రకటించారని గుర్తుచేశారు. **మిగతాది 3లో...**



# నేటి నుంచి మళ్లీ లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభం.

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 08: టీడీపీ నేత నారా లోకేష్ పాదయాత్ర తిరిగి రేపు ప్రారంభం కానుంది. యువగళం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్రకు గతంలో చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో ఓసారి బ్రేక్ పడగా.. తాజాగా మిచౌంగ్ తుపాను ప్రభావంతో బ్రేక్ ఇవ్వక తప్పలేదు. ఇప్పుడు మిచౌంగ్ ప్రభావం తగ్గడంతో తిరిగి రేపు పాదయాత్ర ప్రారంభించేందుకు లోకేష్ సిద్ధమవుతున్నారు. త్వరలో విశాఖలో పాదయాత్ర ముగించేందుకు లోకేష్ ప్లాన్ చేస్తున్నారన్న ప్రచారం నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది.టీడీపీ నేత నారా లోకేష్ రేపు తిరిగి యువగళం పాదయాత్ర ప్రారంభిస్తారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా ఈనెల 4 నుంచి ఈ పాదయాత్రకు బ్రేక్ ఇచ్చారు. టీడీపీ నేతలు, క్యాడర్ తుఫాన్ సహాయక చర్యల్లో నిమగ్నం కావాల్సిన దృష్ట్యా పాదయాత్రకు విరామం ఇచ్చినట్లు లోకేష్ గతంలో ప్రకటించారు. అప్పుడు కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో పాదయాత్ర ఆపిన చోట నుంచి రేపు ఉదయం 10 గంటలకు పాదయాత్ర తిరిగి ప్రారంభిస్తారు.

మరోవైపు లోకేష్ పాదయాత్ర 3 వేల కిలోమీటర్ల మార్క్ కు చేరువవుతోంది. ప్రస్తుతం 2974 కిలోమీటర్లు నడిచిన నారా లోకేష్.. ఈ నెల 11న తుని రూరల్ పరిధిలోని తేటగుంట హైవేపై 3వేల కిలోమీటర్ల



పాదయాత్రను పూర్తి చేసుకోబోతున్నారు. దానికి గుర్తుగా అక్కడే పైలాన్ ఆవిష్కరణ చేయాలని నిర్ణయించారు. ఇప్పటివరకు నారా లోకేష్ మొత్తం 216 రోజుల్లో 2,974 కిలోమీటర్ల దూరం పాదయాత్ర పూర్తి చేశారు.

మరో రెండు నెలల్లో ఏపీలో ఎన్నికల షెడ్యూల్ విడుదలవుతుందని అంచనా వేస్తున్న నేపథ్యంలో లోకేష్ పాదయాత్రను విశాఖలో ముగిస్తారనే ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఇంకా టీడీపీ నుంచి అధికారికంగా ఎలాంటి క్లారిటీ లేదు. కుప్పంలో గతేడాది ప్రారంభించిన పాదయాత్ర వాస్తవానికి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగియాల్సి ఉంది.

## పంట నష్టపోయిన ప్రతి రైతుని ఆదుకుంటా

**- సీఎం జగన్.**

**-నాలుగైదు రోజుల్లో నష్టపరిహారం అందేలా చర్యలు.**

**-తుపాను ప్రభావిత తిరుపతి జిల్లాల్లో సీఎం జగన్ క్షేత్రస్థాయి పర్యటన.**

**-బాధితులు, రైతులను నేరుగా కలిసి వారితో మాట్లాడి భరోసా కల్పించిన సీఎం జగన్.**



ఆంధ్ర ప్రగతి తిరుపతి డిసెంబర్ 08: తుపాను ప్రభావిత ప్రాంతాల పర్యటనకు బయలుదేరిన సీఎం వైఎస్ జగన్ ముందుగా తిరుపతి చేరుకున్నారు, అక్కడినుంచి హెలికాప్టర్ ఏరియల్ వ్యూలో తుపాను నష్టంపై తిరుపతి జిల్లా కలెక్టర్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు, కోట మండలం విద్యానగర్ కు చేరుకున్న సీఎంకు అక్కడి సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు, విద్యానగర్ హెలీప్యాడ్ నుంచి నేరుగా బాలిరెడ్డిపాళెం-గంగన్నపాళెం మధ్యలో స్వర్ణముఖి నదికి గండిపడిన ప్రాంతాలను పరిశీలించారు, నష్టపోయిన పంటలను పరిశీలించారు, రైతుల ఆవేదనను స్వయంగా విని చలించిపోయారు,

# మరో సంచలన సర్వే... ఏపీలో గెలుపు ఎవరిది..?

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 08:

ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. వచ్చే సంక్రాంతి తర్వాత ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఏపీలో ఎన్నికల నగారా మోగనుంది.గెలుపు కోసం అన్ని రాజకీయ పక్షాలు వ్యూహాలు రూపొందించుకుంటున్నాయి. అస్త్ర శాస్త్రాలతో సిద్ధమవుతున్నాయి. తమదే గెలుపు అని నమ్మకం పెట్టుకున్నాయి. ఈ తరుణంలో మరో సర్వే వెలుగులోకి వచ్చింది. ఏపీలో ఏ పార్టీకి బలం ఉందన్నది తేల్చేసింది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఏ పార్టీకి అత్యధిక స్థానాలు దక్కుతాయో అన్న విషయం స్పష్టంగా చెప్పుకొచ్చింది. అదే సమయంలో హోరాహోరీ ఫైట్ నడుస్తుందని కూడా ప్రకటించింది.

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కలిసి నడవాలనుకుంటున్నాయి. వైసిపి మాత్రం ఒంటరి పోరుకే సిద్ధమవుతోంది. బిజెపి, కాంగ్రెస్, వామపక్షాలు ఎవరితో జత కడతాయో ఎన్నికల ముంగిట తేలనుంది. ప్రస్తుతానికి టిడిపి, జనసేన కూటమి కడతాయని తెలుస్తోంది. అందులో బిజెపి చేరే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. వై నాట్ 175 అన్న నినాదంతో వైసిపి ముందుకు సాగుతోంది. తెలంగాణ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పార్టీ ఏపీ పై ఫోకస్ పెట్టే అవకాశం ఉంది. అటు వామపక్షాలు సైతం బిజెపిని విడిచిపెడితే టిడిపి, జనసేన కూటమి వైపు వచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. ఇటువంటి తరుణంలో వస్తున్న సర్వేలు సంచలనం సృష్టిస్తున్నాయి.

తాజాగా ఫస్ట్ స్టెప్ సొల్యూషన్ సంస్థ పోల్ స్కాన్ పేరుతో సర్వే చేపట్టింది. డిసెంబర్ 1 నుంచి రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎలాంటి పరిస్థితి ఉందని తెలుసుకునే ప్రయత్నం చేసింది. మొత్తం 2లక్షల 57 వేల శాంపిళ్లను



సేకరించింది. ప్రభుత్వ పాలన, ఎమ్మెల్యేల పనితీరు, నియోజకవర్గ స్థితిగతులు, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు వంటి అంశాలను పరిగణలోకి తీసుకున్న ఈ సంస్థ ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించింది. క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఈ సర్వే చేసినట్లు చెప్పుకొస్తోంది

ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని ఈ సర్వే తేల్చి చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా 113 నియోజకవర్గాల్లో వైసీపీ బలంగా ఉందని.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే ఆ స్థానాల్లో గెలుపొందడం ఖాయమని స్పష్టం చేసింది. 46 నియోజకవర్గాల్లో వైసీపీకి ఓటమి తప్పదని తేల్చేసింది. మరో 16 నియోజకవర్గాల్లో వైసీపీకి, టిడిపి, జనసేన కూటమికి బిగ్ ఫైట్ ఉంటుందని తేల్చి చెప్పింది. 50.10 శాతం ఓట్లతో వైసిపి ముందంజలో ఉంటుందని.. 43.12 శాతం ఓట్లతో టిడిపి జనసేన తరువాత స్థానంలో నిలుస్తాయని చెప్పుకొచ్చింది. ఇక జాతీయ పార్టీలు అయిన బిజెపి, కాంగ్రెస్ లు టు పాయింట్ జీరో ఎయిట్ శాతానికి పరిమితమవుతాయని ఈ తాజా సర్వే తేల్చేసింది. వైసీపీ విజయం ఖాయమని సర్వే చెప్పడంతో.. ఆ పార్టీ శ్రేణులు తెగ ప్రచారం చేసుకుంటున్నాయి. సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నాయి.

## ఏపీ మంత్రులెవరూ రైతులను పరామర్శించిన దాఖలాల్లేవు.

ఆంధ్ర ప్రగతి భీమడోలు డిసెంబర్ 08:

తుపాను కారణంగా రాష్ట్రంలో పంటలు బాగా దెబ్బతిన్నాయని భాజపా ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ఏలూరు జిల్లా భీమడోలు మండలం పూళ్లలో ఆమె పర్యటించారు.వర్షానికి తడిసిన ధాన్యం రాశులను పరిశీలించారు. అనంతరం పురందేశ్వరి మీడియాతో మాట్లాడారు. ఏపీ మంత్రులెవరూ రైతులను పరామర్శించిన దాఖలాల్లేవని విమర్శించారు.

“రైతు భరోసా కేంద్రాలు నామమాత్రంగా తయారయ్యాయి. తడిసిన ధాన్యం కొంటామన్న భరోసా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వట్లేదు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలి. రంగు మారిన, తడిసిన ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యం కనిపిస్తోంది. గోనె సంచులు సకాలంలో రైతులకు అందట్లేదు” అని పురందేశ్వరి ఆరోపించారు.



# ఉర్దూ జూనియర్ కళాశాలకు భూమి పూజ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 08:
రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీ విద్యార్థుల కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలానీ సమూన్ పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని వైఎస్సార్ నగర్ లో మైనారిటీ ఉర్దూ కళాశాల మరియు వసతి భవనాలకు సంబంధించిన భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, శాసన మండలి సభ్యులు ఇషాక్ భాషా, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్ మాబున్నిసా, జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి, మాజీ ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నౌమాన్, నంద్యాల డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సిబిహ పర్వీన్, ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ కాజీ అబ్దుల్ కలాం, మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, కౌన్సిలర్ సావిత్రమ్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కాలేజ్ భవనానికి 1.99 కోట్లు, వర్కింగ్ ఉమెన్ వసతి భవనాలకు 2.10 కోట్లు, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి భవనాలకు 4.21 కోట్లు, ప్రీ మెట్రిక్ బాలుర వసతి భవనాలకు 2.10 కోట్లు,ముస్లిం మైనారిటీల కోసం సద్భా మండపం కోసం 1.40 కోట్లు వెరసి మొత్తం 11.82 కోట్ల రూపాయలతో భవనాలు నిర్మిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

నంద్యాల పార్లమెంట్ సభ్యులు బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ఇంతవరకు ముస్లిం మైనారిటీలకు ఏ ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయలేదన్నారు. అందరితో సమానంగా ముస్లిం



మైనారిటీలకు కూడ నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఈ ప్రాంతమంతా భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చెందాలని కోరారు.

ఎమ్మెల్సీ ఇషాక్ భాషా మాట్లాడుతూ ఎన్నో ఇబ్బందులకు గురైన ముస్లిం మైనారిటీల కల నేడు సాకారం అయిందన్నారు. అత్యధిక ముస్లింల జనాభా ఉన్న నంద్యాల ప్రాంతానికి ఆలస్యమైనా ఉర్దూ జూనియర్ కాలేజీ, ఇతర భవనాలు రావడం సంతోషంగా ఉందన్నారు. ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీల భవనాలకు సంబంధించి క్యాబినెట్లో ఆమోదింపజేసి మంజూరు చేయడం జరిగిందన్నారు. మంజూరైన భవనాలను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను కోరారు.

స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల పట్టణ అభివృద్ధిలో భాగంగా ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. మైనార్టీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉర్దూ జూనియర్ కళాశాల, వసతి గృహం, వందమంది ఉపయోగపడే వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, సద్భవన్, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ బాయ్స్ అండ్ గర్ల్స్ హాస్టల్ లను దాదాపు 12 కోట్ల రూపాయల వ్యయంతో నూతన 6 భవనాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించుకున్నామన్నారు. గతంలో మైనారిటీ బాలికలు ఉర్దూ మీడియం జూనియర్ కళాశాలలో చదివేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారి సమస్యను పరిష్కరించేందుకు సొంత నిధులతో ఉర్దూ జూనియర్ కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు జీతాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఉర్దూ జూనియర్ కళాశాల, వసతిగృహం తదితర సంక్షేమ భవనాలకు నిధులు ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి స్పందించి భవనాల నిర్మాణానికి 12 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని తెలిపారు.



## బిల్లలాపురం గ్రామానికి చెందిన కుటుంబాలు టీడీపీని వీడి ఎస్సార్సీపీ లో చేరిక.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ డిసెంబర్ 08:
నంద్యాల మండలం బిళ్ళలాపురం గ్రామం హరిజన మత్స్యకార సంఘానికి చెందిన 30 కుటుంబాలు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ సిద్ధం శివరాం, సుబ్బయ్య ఆధ్వర్యంలో టీడీపీని వీడి ఎస్సార్సీపీ లో చేరడం జరిగింది. వీరికి ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి వైఎస్సార్సీపీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. వైఎస్సార్సీపీ కుటుంబంలో చేరడం అభినందనీయం అన్నారు. నేటి నుండి మీరంతా నా కుటుంబం అని పేర్కొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...టీడీపీకి వీరవిధేయులైన వీరు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పాలన ఆకర్షితులై పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. నేటినుండి మీ సమస్య తన సమస్యగా గుర్తించి పరిష్కరిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని భారీ మెజరిటీతో గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దిబ్బన్న, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, బండి చిన్న ఓబులేసు, లక్ష్మి నారాయణ, ఓబయ్య, రాజశేఖర్, పుష్ప రాజ్, స్వామిదాస్, కృష్ణ, తదితరుల పాల్గొన్నారు.

## బోగస్ ఓట్ల తొలగింపుపై జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన ఎంపీ, ఎమ్మెల్యేలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 08:
నంద్యాల జిల్లా పరిధిలో ఉన్న బోగస్ ఓట్లను మరోమారు పరిశీలించి తొలగించాలని కోరుతూ గురువారము వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్వర్యంలో ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి , ఎమ్మెల్సీ ఇసాక్ బాష కలసి జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలానీ సమున్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ... టీడీపీ నేతలు తమపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, బోగస్ ఓట్లను తాము చేర్పిస్తున్నామని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి సూచన మేరకు జిల్లాలో ఓటర్ జాబితా నుంచి బోగస్ ఓట్లను అధికారులు పరిశీలించి తొలగించాలని కోరామన్నారు. పారదర్శకంగా , స్వచ్ఛీకరణ ఓటరు జాబితా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరామన్నారు.

# ఆడుదాం ఆంధ్ర ఎవరికోసం..?

### -క్రీడలను సరుకుగా మార్చిన వైసిపికి క్రీడాలపై ఇప్పుడే ప్రేమ ఎందుకు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 08:
ఆడుదాం ఆంధ్ర పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని డివైఎఫ్ఐ గా స్వాగతిస్తున్నామని అయితే ప్రభుత్వం క్రీడా మైదానాలు,కోచ్ లు, పీఈటి పోస్టులు భర్తీ చేయకుండా, సరైన సమగ్ర సచారం ఇవ్వకుండా కేవలం ప్రచారం కోసం మాత్రమే యువతను. మోసగించడానికి నిరుద్యోగ సమస్యను పక్కదారి పట్టించే దానికి అయితే ఉపయోగం ఉండదు అని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మధు శేఖర్ పట్టణ కార్యదర్శి శివ తెలిపారు.ఆడుదాం ఆంధ్ర లో పాల్గొనే క్రీడాకారులకు దుస్తులు క్రీడా సామాగ్రి రవాణా చార్జీలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

నంద్యాల పట్టణంలోని డివైఎఫ్ఐ కార్యాలయంలో నందు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధుశేఖర్, డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతూ..... 2019 ఎన్నికల ముందు క్రీడాకారుల గురించి గొప్పలు చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే వైయస్సార్ ప్రోత్సాహక బహుమతులు ఇస్తామని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు అయినా ఇప్పటికీ 80% మంది క్రీడాకారులకు వైయస్సార్ ప్రోత్సాహక బహుమతులను అందించలేదని ఆరోపించారు. నంద్యాల జిల్లా లో ఇప్పటికే ఆడుదాం ఆంధ్ర కోసం యువత రిజిస్ట్రేషన్ లు చేసుకుంటున్నారని.కానీ వ్యాయమ ఉపాధ్యాయుల న్యాయనిర్ణేతలుగా చెప్పడానికి దాదాపు చాలా మంది కొరత గా వున్నారని అన్నారు.ఆటలకు సమగ్ర నిర్ణయం రావాలంటే నిపుణులు అయిన వ్యాయమ ఉపాధ్యాయులే కరెక్ట్ అన్నారు.కానీ వారి స్థానం లో వాలంటీర్లకు న్యాయ నిర్ణేతలుగా ఏర్పాటు చేయడం గమనార్హం అన్నారు.కానీ నంద్యాల జిల్లా లో



సచివాలయం ల సరిపడా క్రీడా మైదానాలు లేవు అన్నారు.మరో వైపు గ్రామీణ ప్రాంతాల లో ఇప్పటికే క్రీడా మైదానాలు అనేకం ఆక్రమణకు గురయ్యాయి అన్నారు.ఆటలు అదించడానికి సరిపడా గ్రౌండ్ లు లేవు అన్నారు. పే అండ్ ప్లే విధానంతో ఇప్పటికే స్టేడియలను లీజుకు ప్రైవేటు వారికి అప్పజెప్పారు అన్నారు. ఆటలకు భాగంగా పే అండ్ ప్లే క్రీడలు ఆడిపించే కోచ్ లు సైతం కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ లో కొనసాగి చాలీచాలని జీతాలతో ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని అలాంటివారు క్రీడల పైన ఎలా దృష్టి పెడతారని విమర్శించారు. అలాగే క్రీడలకు బడ్జెట్లో ఎంత కేటాయించారు అని ప్రశ్నించారు. క్రీడలు ఆడిపించే వారికి పే అండ్ ప్లే టార్గెట్ పెట్టడం డబ్బులు కట్టిన వాళ్లే క్రీడా మైదానాలు స్టేడియాలు స్విమ్మింగ్ పూల్స్,ఇండోర్ స్టేడియాలలో ప్రవేశించాలనడం ఇవన్నీ బాగా నైపుణ్యం కలిగిన పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన క్రీడాకారులకు తీవ్రమైన ఇబ్బంది కలిగించే అంశాలు కాదా అని ప్రశ్నించారు. ఈ విధంగా క్రీడలను ప్రైవేటీకరించి ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్నాయి కాబట్టి తీవ్రంగా నిరుద్యోగంతో బాధపడుతున్న యువతను చల్లార్చడానికి వైయస్సార్ ప్రచారాన్ని చేసుకోవడానికి ఆడుదాం ఆంధ్ర పేరు తో క్రీడలను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సరే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రాలో పాల్గొనే క్రీడాకారులందరికీ క్రీడా సామాగ్రిని మరియు రవాణా చార్జీలు దుస్తులు అందించాలని వసతి కల్పించడం క్రీడాకారులకు పెండింగ్ లో ఉన్న ప్రోత్సాహక బహుమతులు అన్నింటిని విడుదల చేయాలని, కోచ్ ల ను రెగ్యులర్ చేసి వారిపై పే అండ్ ప్లే టార్గెట్లను ఉపసంహరించుకోవాలని, క్రీడలకు ప్రతి బడ్జెట్లో నిధులను కేటాయించాలని, పే అండ్ ప్లే రద్దు చేయాలని క్రీడా మైదానాలు స్టేడియాలు ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆడుదాం ఆంధ్రాలో పాల్గొనే యువతి యువకులతో కలిసి ఉద్యమించవలసి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో. డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హరి నాయకులు జబీవుల, రాజు, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వసతులు కల్పించాలి.

### -పి.వై.ఎల్ నాయకులు ఆనంద్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 08:
నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస వసతులు కల్పించాలని ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్)నాయకులు ఆనంద్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు స్థానిక నంద్యాల నగరంలో నంద్యాల జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ (ఎం .ఓ) డి. ప్రసాద్ గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పి.వై.ఎల్ నాయకులు ఆనంద్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రభుత్వ వైద్యశాల నందు అల్ట్రాసౌండ్ మరియు న్యూరో విభాగానికి చెందిన వైద్యులు లేకపోవడంతో రోగులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నంద్యాల జిల్లా వైద్యశాలకు చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి పెద్ద మొత్తంలో ప్రతిరోజు వైద్య అవసరాల కొరకు వస్తున్నారని రోగులు సంబంధిత డిపార్ట్మెంట్ కి వెళ్ళినప్పుడు డాక్టర్లు సరైన వైద్యం అందించడం లేదని అన్నారు. అంతే కాకుండా కొందరు ప్రభుత్వ వైద్యులు మా ఆస్పటల్ నందు సౌకర్యాలు లేవని బయటకు వెళ్లి ప్రైవేటు వైద్య హాస్పిటల్ లో చూపించకుండానే చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదెక్కడి న్యాయం అని ఏదైనా డాక్టర్లతో వాదించగా మీరు పోయి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసుకొండని నిర్లక్ష్యంగా చెబుతున్నారని తెలిపారు. కావున ఇప్పటికైనా తక్షణమే జిల్లా ప్రభుత్వ వైద్యశాల అధికారులు మరియు నంద్యాల జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఆసుపత్రి నందు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పి.వై.ఎల్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



# నలంద జూనియర్ కాలేజీని సీజ్ చేయాలి.



ఆంధ్ర ప్రగతి తాడేపల్లి డిసెంబర్ 08:
నంద్యాల నలంద జూనియర్ కాలేజీని సీజ్ చేయాలని కోరుతూ గుంటూరు తాడేపల్లి రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యాలయాన్ని ముట్టడించిన విద్యార్థి , యువజన నేతలు.6మంది ఇంటర్ విద్యార్థులకు శిరోముండనం చేయించిన నంద్యాల నలంద జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ మహేశ్వర్ రెడ్డిని అరెస్ట్ చేయాలని డిమాండ్.ఇంటర్మీడియట్ విద్యామండలి (సీఓఈ) కో.ఆర్డినేటర్ వెంకట సుబ్బారావు గారికి ఆధారాలు , వినతిపత్రం అందజేసిన నేతలు.స్పందించిన ఇంటర్మీడియట్ విద్యామండలి (సీఓఈ) కో.ఆర్డినేటర్ వెంకట సుబ్బారావు గారు మాట్లాడుతూ ఈ సంఘటనపై ప్రత్యేక కమిటీతో నిష్పక్షపాతంగా విచారణ జరిపి , నలంద జూనియర్ కాలేజీపై ఖచ్చితంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యూ జాతీయ కన్వీనర్ రామకృష్ణ , ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీ (ఏ.ఐఎఫ్.బి) రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజునాయుడు , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి సాయికుమార్ , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధనుంజయుడు , ఏఐఎస్ఏ నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగార్జున , పీ.డీ.ఎస్.యూ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎస్ఎండీ.రఫీ , ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి మాట్లాడారు.నంద్యాల నలంద ప్రైవేట్ జూనియర్ కాలేజీలో గత నెల నవంబర్ 26వ తేదీ సాయంత్రం 7గంటల ప్రాంతంలో అదే కాలేజీ హాస్టల్లో చదివే సీనియర్ , జూనియర్ ఇంటర్ విద్యార్థులకు మెస్ విషయంలో స్వల్ప ఘర్షన కాగా ఈ సమష్యను పెద్దదిగా చూపిస్తూ అహంకారంతో , దురంహంకారంతో రెచ్చిపోయిన నంద్యాల నలంద జూనియర్ కాలేజీ అధినేత మహేశ్వర్ రెడ్డి జూనియర్ , సీనియర్ 6మంది విద్యార్థులకు అల్లరి చేశారనే నెపంతో శిరోముండనం చేశారనీ , మరో విద్యార్థి ఎదురు మాట్లాడాడనే ఉద్దేశ్యంతో నంద్యాల నలంద జూనియర్ కాలేజీ అధినేత ఆ విద్యార్థినిని కర్రతో విచక్షణా రహితంగా కొట్టి తీవ్రంగా గాయపరచి , చెయ్యి విరగగొట్టిన సంఘటనపై నంద్యాల జిల్లాలో గత వారం రోజుల నుండి నిరంతర ఆందోళనలు జరుగుతున్నాయి.శుక్రవారం నాడు గుంటూరు తాడేపల్లి ఇంటర్మీడియట్ విద్యామండలి (సీఓఈ) కో.ఆర్డినేటర్ వెంకట సుబ్బారావుకి ఆదారాలు సమర్పించి , వినతి పత్రాన్ని అందజేశారు.

ఆంధ్ర ప్రగతి
శనివారం డిసెంబర్ 09- 2023

# మిర్చి రైతులను మోసచేయడం సరికాదు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 08:
మిర్చి రైతులను మోసం చేయడం ఆపండి ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి. ఎస్ఎండి యూనుస్ అధికారుల కోరడం జరిగింది
మధ్యతరగతి రైతుల శ్రేయస్ కోసం కాదని ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలుస్తుంది గుంటూరులో ఒక రేటు ఉంటే నంద్యాలలో అంతకన్నా తక్కువ రేటు ఉండడం ఇక్కడ ఉన్న దళారులు అధికారులు సంబంధిత అధికార పార్టీ నాయకులు కలిసి మిర్చి రైతులను దోచుకోవడము చేస్తే రాబోయే రోజుల్లో జగన్ ప్రభుత్వాన్ని ఓటమి తప్పదు ఇప్పటికైనా గమనించి వారికి మద్దతు ధర ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేసిన ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి %ంఎ%.నంద్యాల వాస్తవంగా అయితే మార్కెట్ యార్డులలో రైతు పండించిన వాణిజ్య పంటలన్నిటిని ప్రభుత్వం కొనుగోలు చేయించి న్యాయం చేయడం కోసమే మార్కెట్ యార్డు కానీ అందుకు విరుద్ధంగా జరుగుచున్నవి సరైన సమయంలో అధికారులు రైతులకు డబ్బులు చెల్లించకపోవడం వీటిని ఆసరా చేసుకొని మధ్య దళారులు వ్యాపార వర్గాలు దోచుకుని లాభ పడుతున్నారు. వీటిని అరికట్టలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఉదాహరణ గమనిస్తే అనంతపూర్ జిల్లాలో కొంతమంది నాయకుడు లావబడుతున్నారు. నంద్యాల లో గతంలో జరిగినది. అయినా అధికార పార్టీ నాయకుల్లో చలనం లేదు రైతులు ఆగ్రహిస్తే మీ ప్రభుత్వాలు కూలక తప్పదని తెలియజేస్తున్నాం టిడిపి వారు కూడా ఇటువంటి విషయాల్లో ముందుండి పోరాడకుండా పదవుల కోసం సీట్ల కోసం ఆరాటపడుతున్నారు. రైతు కోసం కృషి చేయడం లేదని నంద్యాల మిర్చి రైతులు వారి బాధలు చూస్తే



అర్థమవుతుంది మేల్కొనండి పోరాడండి చేసాం ప్రభుత్వం తప్పకుండా దిగి వస్తుంది.

# ఏపీలో ప్రజలకు మరో మూడు నెలలే కష్టాలు.

కానీ నేటి గాడితప్పిన ప్రభుత్వ పాలనలో కేంద్ర ప్రత్యేక బృందాలు రాకపోవడం వారి పాలన తీరును తెలుపుతుందని విమర్శించారు. ప్రస్తుతం కురిసిన వర్షాలకు గుంటూరు జిల్లాలో 90 శాతం పంట నీటిపాలైందన్నారు.
అయితే ఇక్కడ మానవ తప్పిదం స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. పంట కాలువలు, డ్రైనేజీ వ్యవస్థ సరిచేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడంతో ఆ ప్రభావం రైతులపై పడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చెల్లించాల్సిన ఫసల్ బీమాకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తన వాటా చెల్లించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. 2014కు ముందు ఇన్‌పుట్‌సబ్సిడీ ఎకరానికి రూ 10 వేలు చెల్లిస్తుంటే దానిని తన హయాంలో రూ.20 వేలకు పెంచామన్నారు.
ఆ ప్రకారం ప్రస్తుతం ఎకరానికి కనీసం రూ.30 వేలైనా పరిహారం చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పంట నష్టపోయిన రైతుల ఆధారాలు తమ వద్ద ఉంచుకోవాలని, వారికి న్యాయం జరిగేలా తాను పోరాడతానని హామీ ఇచ్చారు. 45 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ఎలాంటి తప్పు చేయకపోయినా, అక్రమ కేసులు బనాయించి 52 రోజులు జైల్లో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం ఉంది కదా అని విర్రవీగితే తెలంగాణ మాదిరి ఫలితాలే ఎదురవుతాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, సీనియర్ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ, తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, జనసేన నాయకులు నాదెండ్ల మనోహర్ రైతులు పాల్గన్నారు.


# పేద ప్రజల ఆశాజ్యోతి రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న

## -ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 08:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 21 వ వార్డు నూనెపల్లిలోని హరిజనవాడలో 190 వరోజు మాజీ కౌన్సిలర్ అమృత రాజ్ రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు వార్డులో ఉన్న లబ్ధిదారులను ఆప్యాయతతో పలకరిస్తూ వారికి ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటిదగ్గరకే వస్తున్నాయని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ మంచినీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు వాటిని వెంటనే అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.ఈ సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని నూనెపల్లి హరిజనవాడలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని దాదాపు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వస్తున్నాయని ముఖ్యంగా ఒకటవ తేదీ ఉదయం 6 గంటలకే పింఛన్ ఇంటి దగ్గరికి రావడంతో వృద్ధులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అలాగే కొందరు తెలుగుదేశం నాయకులు నాలుగున్నర సంవత్సరాల పాటు ఏమయ్యారు అని ప్రజలు కష్టాలు ఏమిటి అని పట్టించుకోకుండా ఎలక్షన్లు రావడంతో మళ్లీ మాయమాటలు చెప్పడానికి ప్రజల వద్దకు వస్తున్నారని వారిని నమ్మాల్సిన అవసరం లేదన్నారు దాదాపు రెండు సంవత్సరాలు కరోనా కష్టంలో ఏ ఒక్కరోజు కూడా ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన కూడా రాలేదని ఇప్పుడు మాత్రం కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్ల కోసం వస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలంటూ మరోసారి వైయస్సార్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాభున్నిసా, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫామ్ షావలి, నంద్యాల పట్టణ అధ్యక్షులు పున్న శేషయ్య, జాకీర్ హుస్సేన్, ఆప్కో డైరెక్టర్ సుబ్బారాయుడు కౌన్సిలర్స్ కృష్ణమోహన్, శాదిక్ భాష, పార్థుడు,ల రహంతుల్లా, కిరణ్ కుమార్, లక్ష్మీనారాయణ ,అంజి, రామచంద్రుడు, మా భాష, అప్పన్న, వార్డ్ వైసిపి నాయకులు బత్తుల శేషగిరి, రాజారాం, సుబ్బరాయుడు, శేషక్క, సూరి ,భాస్కర్ ,చెరుకు మహేష్ ,కాశీ ,రవి ,దేవి, రెవిన్యూ అధికారులు మున్సిపల్ సిబ్బంది సచివాల సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు





# డబుల్ ఎంట్రీ ఓటర్లను తొలగించాలి.

ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 08:
మహానంది మండలంలో డబుల్ ఎంట్రీ ఓటర్లను తొలగించాలని కోరుతూ వైసీపి నాయకులు తహశీల్దారు జనార్ధన్ శెట్టికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వరరెడ్డి, జడ్పీటిసి మహేశ్వరరెడ్డి, మండల పోలింగ్ బూత్ కన్వీనర్ కుంచపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల తహశీల్దారు కార్యాలయానికి చేరుకుని తహశీల్దారు జనార్ధన్ శెట్టి, డిప్యూటీ తహశీల్దారు శ్రీనివాసులు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సుమారు 900 డబుల్ ఓట్లు ఉన్నాయని వాటన్నింటినీ పరిశీలించి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసీపి నాయకులు స్వామిరెడ్డి, బాలవెంకటరెడ్డి, కందుల రఘురామిరెడ్డి, గంగిశెట్టి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ప్రారంభం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 08:
నంద్యాల హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ పరివర్తన్ వారోత్సవాల్లో భాగంగా ఈరోజు నంద్యాల హెచ్.డి.ఎఫ్.సి మెయిన్ బ్రాంచ్ నందు స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని బ్యాంక్ డివిజినల్ అకౌంట్ ఆఫీసర్ నాగేశ్వర రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో చాలామంది ఖాతాదారులు, బ్యాంక్ సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని ఉత్సాహంతో రక్తదానం చేశారు. అలాగే స్వచ్ఛందంగా రక్తదానం చేసినవారికి హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ మేనేజర్ గౌస్ మొద్దీన్, ఆపరేషన్స్ మేనేజర్ హరి బాబు, క్లస్టర్ హెడ్ శిరీష్ కళ్యాణ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ బాషా, డిప్యూటీ మేనేజర్ విష్ణువర్ధన్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన స్థలంకేటాయించండి... తోడేండ్ల పల్లె దళితుల మొర...

చాగలమర్రి : డిసెంబర్ 8:
ఎన్నో సంత్సరా లుగా స్మశానం లేక చెరువుగట్లు, పొలం గట్లు, వాగు వంకలు వారన మృతదేహాలను పూడ్చి పెడుతున్నామని స్మశాన స్థలం కేటాయించాలని కోరుతూ మండలం లోని తోడేండ్లపల్లె గ్రామ దళితులు సంజీవ రాయుడు, బాల గురయ్యా, ప్రవీణ్,ఏసయ్య ఓబన్న, ఓబులేసు వెంకటపతి, చెన్నయ్య మరో 40 మంది సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలుమార్లు స్మశాన స్థలం కోసం దరఖాస్తు చేస్తున్నప్పటికిని సంబంధిత అధికారులు స్పందించడం లేదన్నారు. కనీసం దళితునికి స్మశానంలో నైనా సమానత్వం కల్పించండి అంటూ అధికారులను ప్రజా ప్రతినిధులను విన్నవించినా ఫలితం లేదన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం ద్వారానైనా స్మశాన స్థలం కోసం భూమిని కొనుగోలు చేసి ఇవ్వాలని వారు కోరారు. అధికారులు స్పందించకుంటే జిల్లా కలెక్టర్ కు తెలియచేసి ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లి తమ గోడును విన్నవించుకుంటామని తెలిపారు.



# శిల్పా కుటుంబ పాలనను పారద్రోలుదాం.

## - నంద్యాల టీడీపీ ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్08:
నంద్యాల మండలానికి సంభందించిన నాయకులతో క్లస్టర్.యూనిట్.బూత్ ఇంచార్జ్ లతో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో టీడీలు నంద్యాల ఇంచార్జ్ ఫరూక్ మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడే కొద్ది ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన శిల్పా రవి మరియు అతని తండ్రి శిల్పా మోహన్ రెడ్డి కుటిల రాజకీయాలు చేస్తారని వాటిని గ్రామ నాయకులు పసిగట్టి అప్రమత్తతో ఉండాలని పేర్కొన్నారుశిల్పా కుటుంబ పాలనను నంద్యాల నుండి పారద్రోలాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా టీడీపీ సానుభూతి పరులు ఓటు హక్కు ఉందో లేదో చూడాల్సిన బాధ్యత క్లస్టర్.యూనిట్.బూత్ కన్వీనర్లదేనని దిశ నిర్దేశం చేశారు ఇప్పటికే చాలా మంది ఓట్లు అధికార పార్టీ నేతలు తొలగించారని దాదాపు 10వేల దొంగ ఓట్లు ఎక్కించారని దీనిపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలన్నారు ఓటమి భయంతోనే వైసీపీ పార్టీ ఇటువంటి రాజకీయాలకు తెరలేపిందని ఆరోపించారు.నాలుగున్నరేళ్ళా పరిపాలనలో జగన్ పై ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టి చంద్రబాబు నాయుడును చేయాలని విజ్ఞప్తి చేశారు చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే బాబు ష్యురిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ పేరుతో 6 పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ బాబాన్.న్యాయ వాదులు.రామచంద్రరావు.తులసి రెడ్డి. ప్రసాద్ రెడ్డి.ఎన్.ఎమ్.డి ఫిరోజ్.త్రిలింగేశ్వర్ రెడ్డి. విశ్వనాథ్ రెడ్డి. చింతల సుబ్బరాయుడు జన సేన నాయకులు విశ్వనాథ్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కురువ సుగుణమ్మకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆపేది లేదు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 08:
కురువ సుగుణమ్మ మరియు బలిజ లక్ష్మీ లకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆపేది లేదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. బి క్యాంపు నందలి స్థానిక మహిళా ఐక్య వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కమ్మ వెంకటేశ్వర్ల చేతిలో ఆర్థిక మోసానికి బలైన కురువ సుగుణమ్మ , బలిజ లక్ష్మీ లకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టరుకి జిల్లా యస్.పి.కి స్పందనలో ఫిర్యాదు ఇచ్చిన నేటి వరకు ఏలాంటి స్పందన లేకపోవడం బాధాకరమని ఆమె అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్యం తీరును నిరసిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక పోరాటం కొనసాగుతుందని ఆమె అన్నారు.కమ్మ వెంకటేశ్వర్లు అతని అల్లుడు డి.ఎస్.పి యుగంధర్ బాబు ధన, కుల అధికార పలుకు బడులకు తలొగ్గిన పోలీసులు బాధిత మహిళలకు న్యాయం చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆమె తెలిపారు ఒక పథకం ప్రకారం కుట్రపన్ని పొలం అమ్ముతానని అడ్వాన్స్ గా డబ్బులు ఇప్పించుకొని ఆ తర్వాత పొలం అమ్మకుండా బాధితులను మోసం చేసిన కమ్మ వెంకటేశ్వర్ల పైన, మామను అడ్డం పెట్టుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ మహిళలను మోసం చేయడంలో పరోక్షంగా తనవంతు పాత్ర పోషించిన డిఎస్పి యుగంధర్ బాబు పైన తక్షణమే చీటింగ్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టి బాధిత మహిళలకు న్యాయం చేయాలని, లేని పక్షంలో వచ్చే వారంలో జిల్లా పోలీసు కార్యాలయం ముందు మహిళా ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపడతామని ఆమె అన్నారు. సమావేశంలో మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి మరియు బాధితులు కురువ సుగుణమ్మ కె.పి.అమీన్ లు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను పర్మనెంట్ చేయాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 08:
రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో వేలాది మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు అహర్నిశలు పనిచేస్తూ విద్యుత్ సంస్థకు ప్రజలకు నిత్యం సేవలందిస్తున్నటువంటి కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులువి . యేసు రత్నం జిల్లా కార్యదర్శి ఏ నాగరాజు సహాయ కార్యదర్శి వి బాల వెంకట్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారము 10 సంవత్సరాలు పని చేసినటువంటి కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు వారిని విద్యుత్ సంస్థలో విలీనం చేయాలి. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు పర్మనెంట్ కార్మికులతో పాటు వైద్య సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించాలి. పీస్ రేటులో పనిచేసేటువంటి కార్మికులను బిల్ రీడర్స్ ట్రాన్స్ఫార్మర్ కార్మికులు ప్రైవేటు రెవెన్యూ క్యాషియర్స్ ఉద్యోగ భద్రత కల్పించాలి. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలి. వారి కుటుంబంలో భార్యకు పెన్షన్ ఇవ్వాలి. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు ఈపీఎఫ్ స్లిప్స్ ఇవ్వాలి. సంవత్సరం సంవత్సరం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేసి వైఎస్ఆర్ ప్రభుత్వం తన మాట నిలబెట్టుకోవాలని వారు కోరారు. పర్మనెంట్ కార్మికులకు పెండింగ్లో ఉన్న పిఆర్సి నిధులను వెంటనే వారికి ఇవ్వాలి. ప్రతినెలా కాంట్రాక్టు పర్మినెంట్ కార్మికులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వాలి. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్థను ప్రైవేటీకరణ చేస్తూ ఉద్యోగులు కార్మికులకు తీవ్ర నష్టం చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో ఆందోళనకు సిద్ధం కావాలని వారు కోరారు.

# పంట నష్టపోయిన ప్రతి రైతుని ఆదుకుంటా- సీఎం జగన్.

అక్కడి నుంచి బాలిరెడ్డిపాళెం చేరుకుని తుపాను బాధితులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. అందరితో మాట్లాడి వారి సమస్యలు విన్న అనంతరం హెలీప్యాడ్ కు వెళుతూ కూడా మార్గమధ్యంలో పంట నష్టాన్ని పరిశీలించారు. నష్టపోయిన అన్నదాతలకు ఓదార్పునిచ్చారు. అనంతరం సీఎం జగన్ ఏమన్నారంటే..

ఈ ప్రాంతంలో కురిసిన వర్షాలు, జిల్లాలో మొత్తం యావరేజ్తో పోల్చుకుంటే కూడా అందులో సగం ఈ నాలుగైదు రోజుల్లోనే కురిశాయి. దాదాపు 40-60 సెంటీమీటర్ల వర్షం వచ్చిన పరిస్థితులు. మనందరికీ జరిగిన నష్టం, వచ్చిన కష్టం ఎవరైనా చెప్పడానికి కూడా సాధ్యపడనంత బాధ కలిగించే అంశాలే. దాదాపు ఈ ప్రాంతంలో 92 రిలీఫ్ క్యాంపులను పెట్టాం. 8,364 మందిని రిలీఫ్ క్యాంపులకు షిఫ్ట్ చేయడం జరిగింది. దాదాపు 60 వేల మందికి పైచిలుకు, వారికి రేషన్ బియ్యం 25 కేజీలు, కందిపప్పు, పామాయిల్ లీటరు, కేజీ ఆనియన్లు, బంగాళాదుంపలు.. ఇవన్నీ ఇవ్వడం జరిగిందని సీఎం జగన్ పేర్కొన్నారు.

ఏ రాష్ట్రంలో లేని వ్యవస్థ మన రాష్ట్రంలో ఒకటి ఉంది. అది వాలంటీర్ వ్యవస్థ, సచివాలయం వ్యవస్థ. ఈ వ్యవస్థ వల్ల ఎవరికి ఎక్కడ ఏ నష్టం జరిగినా ఎవరూ కంగారు పడాల్సిన పని లేదు. అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రతి ఒక్కరికీ భరోసా ఇస్తూ చెబుతున్నా. ఏ ఒక్కరికీ నష్టం జరగదు. నాకు నష్టం జరిగినా ఎదుటివాడికి వచ్చింది, నాకు రాలేదని అనుకోవాల్సిన పని లేదు. ప్రతి ఒక్కరికీ మంచి జరిగించే కార్యక్రమం జరుగుతుంది. డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. 62 వేల కుటుంబాలకు రేషన్ డిస్ట్రిబ్యూషన్ కిట్లు పంపిణీ చేస్తున్నాం. ప్రతి ఇంటికీ రూ. 2,500 డబ్బులు ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది. దాని వల్ల మీ ఇళ్లలో నీళ్లు వచ్చిన వారికి, సామాన్లకు నష్టం జరిగిన వారికి, ఇబ్బందులు పడిన పరిస్థితుల్లో ఈ డబ్బుతో కాస్తో కూస్తో ఉపశమనం కలుగుతుంది. ఈరోజు మొదలు పెడితే మరో నాలుగు రోజుల్లో ప్రతి ఇంటికీ వాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది వచ్చి ప్రతి ఇంట్లోనూ రూ. 2,500 డబ్బులిచ్చే కార్యక్రమాలు చేసుకుంటూ పోతారు.

పంట నష్టపోయిన పరిస్థితుల్లో ఏ ఒక్కరు ఉన్నా భయపడాల్సిన, బాధపడాల్సిన అవసరం లేదు. ఈ జిల్లాల్లో స్టాండింగ్ క్రాప్ లేదు కాబట్టి కాస్తో కూస్తో ఉపశమనం. ఎవరెవరు పంట వేశారో, నష్టపోయారో 80 శాతం సబ్సిడీతో సీడ్ ఇచ్చే కార్యక్రమం చేస్తాం. నాలుగైదు రోజుల్లో అన్నీ దగ్గరుండి కలెక్టర్లు పూర్తి చేశారు. ఈరోజు నుంచి వారం పట్టొచ్చు. ప్రతి ఒక్కరికీ జరగాల్సినమంచి జరుగుతుంది. కరెంటు చాలా ఫాస్టా రీస్టోర్ చేశారు. యంత్రాంగం అంతా ఇక్కడే పని చేస్తున్నారు. రెట్టించిన వేగంతో పని చేస్తున్నారు. టీమ్స్ ను మొబిలైజ్ చేస్తున్నారు. చాలా ప్రాంతాల్లో కరెంటు రీస్టోర్ అయ్యింది. కొన్ని కాలనీల్లో రీస్టోర్ కాని పరిస్థితి ఉంటే అవన్నీ డీటెయిల్స్ తీసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కలెక్టర్లు వాలంటీర్ల ద్వారా రీస్టోర్ అయ్యిందా అనే డీటెయిల్స్ తీసుకొని ప్రతి ఒక్కరికీ ఆ సమస్య లేకుండా చేస్తారు. అన్ని రకాలుగా ఈ ప్రభుత్వం మీకు తోడుగా ఉంటుందని మరోసారి మీకు తెలియజేస్తున్నా. ఇక్కడికి రాకముందు స్వర్ణముఖిలో జరిగిన బ్రీచ్ కారణంగా ఎలాంటి నష్టం జరిగిందో చూశాను. దానికి పర్మినెంట్ సొల్యూషన్ వెతకాలని చెప్పాను. హైలెవల్ బ్రిడ్జి కడితే బాగుంటుందని చెప్పారు. దాని కోసం రూ. 30 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. హైలెవల్ బ్రిడ్జిని శాంక్షన్ చేస్తున్నా.

రోడ్లు రిపేర్ చేసే కార్యక్రమాలు, టెంపరరీ పనులన్నీ మొదలు పెట్టి పునరుద్ధరణకు శ్రీకారం చుడతాం. రోడ్లు, ఆర్డబ్ల్యూఎస్, ఆర్అండ్బీ రోడ్లు, చిన్న చిన్న ట్యాంకుల రిపేరీ కోసం రూ. 32 కోట్ల ప్రపోజల్స్ వచ్చాయి. యుద్ధ ప్రాతిపదికన మొదలు పెట్టించే కార్యక్రమాలు జరుగుతాయి. ఈ ప్రభుత్వం మీది అన్నది గుర్తు పెట్టుకోండి. ఈ ప్రభుత్వంలో ఏ ఒక్కరికైనా మంచే జరుగుతుంది తప్ప.. చెడు అనేది ఎప్పుడూ జరగదు. ఏ చిన్న సమస్య అయినా, వాళ్లకు రావాల్సింది రాని పరిస్థితి ఎక్కడైనా ఎవరికైనా ఉందంటే జగనన్నకు చెబుదాం 1902కు ఫోన్ కొట్టండి.. నా ఆఫీస్కే ఫోన్ వస్తుంది. అందరికీ అందించే కార్యక్రమం కలెక్టర్ బాధ్యతలు తీసుకుంటారు అని సీఎం జగన్ స్పష్టం చేశారు.



-ప్రవేటు ఆసుపత్రుల నుంచి ప్రతి రోజు సర్జికల్ వేస్ట్ డంప్ యార్డ్ కు తరలింపు.
-అధికారులు చెపితేనే రోజు తీసుకొస్తున్నామని చెపుతున్న సిబ్బంది.
-ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు.
-అనారోగ్యాల పాలవుతున్న పివి నగర్ మరియు డంపింగ్ యార్డ్ సిబ్బంది.
-అధికారులపై చర్యలు శూన్యం.
-చోద్యం చూస్తున్న పొల్యూషన్ బోర్డ్ అధికారులు.

## అధికారుల అనుమతితోనే సర్జికల్ వేస్ట్‌ను

# డంపు యార్డుకు తరలిస్తున్నారా..?





ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 08:

ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన అధికారులు అవినీతికి పాత్ర వేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిస్థితి నంద్యాల మున్సిపాలిటీలో కనిపిస్తున్నది.వివరాల్లోకి వెళితే నంద్యాల మున్సిపల్ అధికారులకు ప్రజల ప్రాణాలంటే లెక్క లేకుండా పోతున్నది.ప్రవేటు ఆసుపత్రుల యాజమాన్యాలతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకొని ఆసుపత్రుల నుంచి సర్జికల్ వేస్ట్ ను డంప్ యార్డ్ కు తరలించడం యదావిధిగా కొనసాగుతోంది.గతంలో సింగం సినిమాను తలపిస్తున్న డంప్ యార్డ్ అన్న వార్తను ఫోటోలతో సహా ఆంధ్ర ప్రగతి దినపత్రిక ప్రచురించిన విషయం తెలిసిందే. అయితే అధికారులు కొద్ది రోజులు కట్టడి చేశారు. తర్వాత యదావిధిగా ప్రతిరోజూ పట్టణంలోని వివిధ ఆసుపత్రుల నుంచి ట్రాక్టర్లతో సర్జికల్ వేస్ట్ తీసుకొని డంపు యార్డుకు తరలిస్తున్నారు.ఈ రోజు ఉదయం పద్మావతి నగర్ ఎదురుగా ఉన్న ఆసుపత్రి వద్ద మున్సిపల్ సిబ్బంది ట్రాక్టర్ లో మెడికల్ వేస్ట్ ప్లాస్టిక్ కవర్లో వేయడంతో వాటిని విప్పదీసి చూడడంతో అసలు విషయం బయటపడింది.ఈ విషయాన్ని ట్రాక్టర్ డ్రైవర్ నీ అడగడంతో అధికారుల ఆదేశాల మేరకు ప్రతిరోజూ హైదర్ ఆసుపత్రి,క్రిటికల్ కేర్, రామయ్య ఆసుపత్రి ఇంకా కొన్ని ఆసుపత్రుల నుంచి సర్జికల్ వేస్ట్ ను మున్సిపల్ డంపింగ్ యార్డ్ కు తీసుకొని పోతున్నామని చెప్పారు.ట్రాక్టర్ లో వున్న సిబ్బంది నుంచి సమాధానం రావడం లేదు.మరో వైపు డంప్ యార్డ్ లో పని చేస్తున్న సిబ్బంది లో కొందరికి డంప్ యార్డ్ లో సర్జికల్ వేస్ట్ చెత్తతో పాటు కాల్చడం వల్ల అనారోగ్యాల భారిన పడి రోజు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.సర్జికల్ వేస్ట్ కర్నూల్ నుంచి రోజు రావాల్సి ఉండగా మూడురోజులకు ఒకసారి వస్తుండడంతో ఇలా జరుగుతుందని అధికారులు చెప్పుకొస్తున్నారు.కర్నూల్ నుంచి సర్జికల్ వేస్ట్ తీసుకొని పోయేవారు నంద్యాలలో ఎన్ని ఆసుపత్రుల నుంచి సర్జికల్ వేస్ట్ తీసుకొని పోతున్నారో వివరాలు గోప్యం.తీసుకొని పోయినా సర్జికల్ వేస్ట్ ఎక్కడ కలుస్తున్నారు అనే దానికి సమాధానం దొరకదు.మరో వైపు ప్రవేటు ఆసుపత్రుల నుంచి సర్జికల్ వేస్ట్ డంప్ యార్డ్ కు తీసుకొని పోవడానికి అధికారులకు ప్రతి నెల చీకటి ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు గుస,గుస లు వినిపిస్తున్నాయి.అధికారులు చెత్త పన్ను వాసులు చేసి లెక్కలు చూపలేదని మున్సిపల్ కౌన్సిల్ సమావేశం లో కౌన్సిలర్ పిచ్చికే నాగార్జున అడిగిన ప్రశ్నకు మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పలేకపోతున్నారు.1 వ వార్డ్ ప్రజలు రోజు పడుతున్న బాధలు అన్నీ ఇన్ని కావు సాక్షాదారాలతో సహా మీ ముందు పెడుతున్నా క్రింది స్థాయి సిబ్బంది పొట్టకొట్టకుండా కాసులకు కక్కుర్తిపడిన వారిపై చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలనిప్రజలుకోరుతున్నారు.పొల్యూషన్ అధికారులు ఎక్కడవున్నారో చెప్పాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు

